APTEL /25/A2478

# క్రైం కౌంటర్

ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం

తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 44 గుంటూరు, శుక్రవారం 24 - 10 - 2025 పేజిలు : 4 వెల. 2 /-

రిపోర్టర్లు కావలెను

క్రైం కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో

- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు

కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

98497 07349

## తిరువూరు టీడీపీ ఇష్యూపై స్పందించిన కేశినేని శివనాథ్



**ఎన్టీఆర్ జిల్లా (జగ్గయ్యపేట), 23 క్రైమ్ కౌంటర్ న్యూస్ :** తిరువూరు టీడీపీ ఇష్యూ పై తెలుగుదేశం విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్(చిన్ని) స్పందించారు. ఇవాళ(గురువారం) జగ్గయ్యపేటలో కేశినేని శివనాథ్ మీడియాతో మాట్లాడారు. తాను టీడీపీలో క్రమశిక్షణగల నాయకుడినని స్పష్టం చేశారు. తాను టీడీపీలో ఓ కార్యకర్తనని.. అధిష్ఠానం మాట జవదాటనని క్లారిటీ ఇచ్చారు. తిరువూరు విషయం అందరికీ తెలుసునని చెప్పుకొచ్చారు. వైసీపీ అనుచరుడిగా తాను లేనని స్పష్టం చేశారు. ఎవరి పీఏ ఎవరికీ డబ్బులు ఇచ్చారో నిరూపించాలని కేశినేని శివనాథ్ సవాల్ విసిరారు. అయితే, తిరుపూరు టీడీపీ నేతల ఇష్యూపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి, టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ఇప్పటికే స్పందించారు. నేతలు క్రమశిక్షణ దాటితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. నేతల మధ్య సమన్వయం ఉండాలని.. వివాదాలకు అవకాశం ఇవ్వవద్దని సీఎం చంద్రబాబు ఆదేశించారు. దుబాయ్‌లో పలువురు పారిశ్రామిక వేత్తలతో సీఎం వరుసగా భేటీ అవుతున్నారు. ఏపీకి పెట్టుబడుల సాధనే లక్ష్యంగా పర్యటిస్తున్నట్లు ముఖ్యమంత్రి వివరించారు. ఈ నేపథ్యంలో టీడీపీలో ఇలాంటి రాజకీయ సమస్యలు లేవనెత్తడంపై సీఎం చంద్రబాబు సీరియస్ అయ్యారు. టీడీపీ ఏపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ రావుని అడిగి తిరుపూరు ఇష్యూపై చంద్రబాబు వివరాలు తెలుసుకున్నారు. తిరుపూర్ ఇష్యూపై దుబాయ్ నుంచి ఏపీకి వచ్చిన తర్వాత చర్యలు తీసుకుంటానని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

# సీఎం చంద్రబాబు స్ట్రాంగ్ వార్నింగ్

## బాధ్యత లేకుండా ప్రవర్తించే వారిని ఉపేక్షించండి.



**అమరావతి, 23 క్రైమ్ కౌంటర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ లో బాధ్యత లేకుండా ప్రవర్తించే నేతలని ఇక మీదట ఉపేక్షించబోనని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి, టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు వార్నింగ్ ఇచ్చారు. టీడీపీలో కొందరు నేతల క్రమశిక్షణా రాహిత్యంపై, మీడియా, సోషల్ మీడియాల్లో రచ్చకు దిగడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. టీడీపీలో ఇలాంటి పరిణామాలపై చంద్రబాబు అసంతృప్తి వ్యక్తం చేశారు. వివిధ అంశాలపై నేతలు బహిరంగంగా విమర్శలు చేసుకోవడం, వివాదాలు సృష్టించేలా వ్యాఖ్యలు చేయడాన్ని సీరియస్‌గా తీసుకున్నారు సీఎం చంద్రబాబు. ఈ అంశాలపై దుబాయ్ నుంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టీడీపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ రావుతో మాట్లాడారు ముఖ్యమంత్రి చంద్రబాబు. ఉమ్మడి కృష్ణా జిల్లాలో వివాదానికి కారణమైన ఇద్దరు నేతలను పిలిచి మాట్లాడతానని సీఎం చంద్రబాబుకు చెప్పారు పల్లా శ్రీనివాస్. వాళ్లతో మాట్లాడాల్సిన అవసరం లేదని పల్లాకు స్పష్టం చేశారు ముఖ్యమంత్రి. యూఏఈ నుంచి వచ్చాక పార్టీలో ఘటనలు, నేతల వ్యవహారంపై తానే దృష్టి పెడతానని క్లారిటీ ఇచ్చారు చంద్రబాబు. ఏపీకి పెట్టుబడులు తీసుకువచ్చేందుకు తాను విదేశాల్లో పర్యటిస్తుంటే... కొంతమంది టీడీపీ నేతలు బాధ్యత లేకుండా ప్రవర్తిస్తున్నారని అసంతృప్తి వ్యక్తం చేశారు సీఎం చంద్రబాబు. పార్టీలో అయినా, ప్రభుత్వంలో అయినా పాజిటివ్ నెస్ దెబ్బతీసేలా, క్రమశిక్షణ ఉల్లంఘించేలా వ్యవహరించే వారిని ఇక ఉపేక్షించేది లేదని సీఎం చంద్రబాబు హెచ్చరించారు. ఏమైనా ఇబ్బందులుంటే పార్టీ అంతర్గత వేదికలపై చర్చించాలని.. ఇలా బహిరంగంగా విమర్శలు చేయడం క్రమశిక్షణను ఉల్లంఘించడమేనని సీఎం చంద్రబాబు హెచ్చరించారు. బాధ్యాతారాహిత్యమైన వ్యాఖ్యలతో అనవసరమైన చర్చకు తావిచ్చేలా నేతలు వ్యవహరించడం సమంజసం కాదని మందలించారు. క్రమశిక్షణ లేని టీడీపీ నేతలని కఠినంగా డీల్ చేయాల్సిన అవసరం వచ్చిందని అభిప్రాయపడ్డారు. అయితే, దుబాయ్ నుంచి సీఎం చంద్రబాబు ఇచ్చిన ఆదేశాలతో ఉమ్మడి కృష్ణా జిల్లా నేతల సమావేశాన్ని పల్లా శ్రీనివాస్ రద్దు చేశారు.

# భోగాల కోసం

## రుషికొండ ప్యాలెస్ కట్టించుకున్న పెద్ద మనిషి జగన్



**అమరావతి, 23 క్రైమ్ కౌంటర్ న్యూస్ :** మాజీ సీఎం, వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై సర్వేపల్లి ఎమ్మెల్యే, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం నాడు ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ ప్రెస్‌మీట్ నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. జగన్ చేసిన కామెంట్లు చూస్తే పాపాలు చేసే వాళ్లు నీతులు చెప్పినట్లు ఉన్నాయని దుయ్యబట్టారు. ఇక సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మాట్లాడుతూ.. 'నకిలీ మద్యం వ్యవహారంతో తనకు సంబంధం లేదని జగన్ బుకాయిస్తాడు. తనకు సంబంధం లేని గూగుల్ అంశంలో తానే క్రెడిట్ దక్కించుకునేలా మాట్లాడుతున్నాడు. డ్రాయర్ల కంపెనీని వెళ్లగొట్టిన వ్యక్తి డేటా కంపెనీ తెచ్చారట. ఇలాంటి మాటలు చెప్పుకోవడానికైనా సిగ్గుండాలి, మాట్లాడ్డానికైనా బుద్ధి ఉండాలి. డేటా సెంటర్‌అంటే దానికేం సీన్ లేదు... అదో గొడౌన్ మాత్రమేనని సాక్షిలో రాయిస్తారు. మళ్లీ దాన్ని రాష్ట్రానికి తానే తీసుకొచ్చానని అంటాడు. అప్పట్లో కియా కార్ల కంపెనీని తెచ్చింది.. తన తండ్రేనని, ఇప్పుడు గూగుల్ సంస్థను తానే తెచ్చానని చెప్పుకుంటున్నాడు. గూగుల్ సంస్థనైనా తాడేపల్లి ప్యాలెస్ గూట్లో పెట్టేసే ఇంటర్నేషనల్ నేరస్తుడు జగన్. పెట్టుబడులు రాకుండా చేసి... సొంత కంపెనీల ద్వారా మద్యం సరఫరా చేయించి ప్రజా ధనాన్ని గుటుక్కుమని మింగిన జగన్... గూగుల్ తెచ్చారా..?. మద్యం విషయంలోనూ జగన్ అనేక అసత్యాలు మాట్లాడారు. జనార్దన్ రావు-జోగి బంధం బయటపడిన తర్వాత కూడా ఇంకా అవాకులు చవాకులు పేల్చుతున్నారు. జోగి-జనార్దన్ రావు కాంబినేషనులో నకిలీ మద్యాన్నితయారు చేయించింది చాలక... ఇంకా పిచ్చి కబుర్లు చెబుతారా?. క్యూఆర్ కోడ్ తో వాస్తవాలేంటో తెలుసుకోండంటే... డైవర్షన్ అంటావేంటి జగన్. మద్యం బాటిళ్లపై క్యూఆర్ కోడ్ దుకాణదారులే కాదు... వినియోగదారులూ స్కాన్ చేసుకోవచ్చు. కావాలంటే జగన్ కూడా స్కాన్ చేసి తెలుసుకోవచ్చు. భోగాల కోసం రుషికొండ ప్యాలెస్ కట్టుకున్న పెద్ద మనిషి... భోగాపురం ఎయిర్ పోర్టు గురించి మాట్లాడ్డం విడ్డూరంగా ఉంది. ఇన్నాళ్లూ జగన్ సగం పిచ్చొడనుకున్నాం.. తాజాగా ఆయన చేసిన వ్యాఖ్యలను చూస్తే.. పూర్తిగా పిచ్చోడని తెలిసింది' అంటూ సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు.

2 లో

# క్రీడా రంగంలో ఏపీ

## - ఆస్ట్రేలియా జట్టుకు లోకేష్ ప్రయత్నం



**ఆస్ట్రేలియా, క్రైమ్ కౌంటర్ న్యూస్ :: అక్టోబర్ 23 :** రాష్ట్ర విద్యా, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ఆస్ట్రేలియా పర్యటన ఐదవ రోజుకు చేరుకుంది. ఏపీకి పెట్టుబడులే లక్ష్యంగా మంత్రి పర్యటన కొనసాగుతోంది. ఈ పర్యటనలో ఆర్థిక, విద్యా, పర్యాటక రంగాల్లో పెట్టుబడుల కోసం వివిధ సంస్థల ప్రతినిధులతో మంత్రి కీలక చర్చలు నిర్వహించారు. తాజాగా విక్టోరియా టూరిజం, స్పోర్ట్స్ మంత్రి స్టీవ్‌తో లోకేష్ భేటీ అయ్యారు. ఏపీలో హెరిటేజ్ టూరిజం అభివృద్ధికి సహకారం అందించాలని కోరారు. క్రికెట్, హాకీల్లో ఉమ్మడి శిక్షణా శిబిరాలు, ఫ్రెండ్లీ మ్యాచ్‌లు నిర్వహించాలని విక్టోరియా టూరిజం, స్పోర్ట్స్ మంత్రి స్టీవ్‌కు మంత్రి వినతి చేశారు. అనంతరం టాస్మానియా వర్సిటీ ప్రతినిధులతో మంత్రి లోకేష్ సమావేశ మయ్యారు. ఫార్మసీ, పారామెడికల్ కోర్సుల్లో పాఠ్య ప్రణాళికల

2 లో


# అబుదాబిలో పారిశ్రామిక వేత్తలతో వరుస భేటీ




**అమరావతి, 23 క్రైమ్ కౌంటర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు యూఏఈలో పర్యటిస్తున్నారు. ఈ మేరకు సీఎం చంద్రబాబు యూఏఈ పర్యటనలో బిజీ బిజీగా ఉన్నారు. తన పర్యటనలో భాగంగా రెండో రోజు అబుదాబీలో ముఖ్యమంత్రి చంద్రబాబు వరుసగా పారిశ్రామికవేత్తలతో సమావేశం అవుతున్నారు. అబుదాబీ చాంబర్ చైర్మన్ అహ్మద్ జాసిమ్ అల్ జాబీ, జీ-42 సీఈవో మాన్సూర్ అల్ మాన్సూరీతో భేటీ అయ్యారు. ఈ సమావేశాల్లో ఏపీకి కావాల్సిన పెట్టుబడులపై సీఎం చంద్రబాబు చర్చిస్తున్నారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నుంచి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ దిశగా ఏపీ పయని స్తోందని ఉద్ఘాటించారు సీఎం చంద్ర˘బాబు. రాజధాని అమరావతిలో క్వాంటమ్ కంప్యూటింగ్ సేవలు జనవరి నుంచి అందుబాటులోకి వస్తాయని స్పష్టం చేశారు ముఖ్యమంత్రి చంద్రబాబు. ఏపీ రాజధాని అమరావతి కొత్త అవకా శాలకు, ఇన్నోవేషన్‌కు కేంద్రంగా ఉంటుందని వివరించారు.

2 లో

# అలర్ట్‌గా ఉండండి.. ప్రజలు ఇబ్బంది పడొద్దు



**అమరావతి, 23 క్రైమ్ కౌంటర్ న్యూస్ :** రాష్ట్రంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో మున్సిపల్ కమిషనర్లను మంత్రి నారాయణ అప్రమత్తం చేశారు. గురువారం నాడు మున్సిపల్ కమిషనర్లు, ఉన్నతాధికారులతో మంత్రి టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. వర్షాల వల్ల ప్రజలకు ఇబ్బంది లేకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. లోతట్టు ప్రాంతాల్లో నీరు నిల్వ లేకుండా ఎప్పటికప్పుడు తొలగిస్తూ ఉండాలని ఆదేశించారు. ఇంజనీరింగ్ , పారిశుద్ధ్య సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దన్నారు. తాగు నీరు కలుషితం కాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అన్ని

2 లో

# దాన్ని బట్టే వైసీపీ సభ్యుల అనర్హతపై నిర్ణయం: డిప్యూటీ స్పీకర్



**విశాఖపట్నం, క్రైమ్ కౌంటర్ న్యూస్ అక్టోబర్ 23 :** మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణం రాజు కీలక వ్యాఖ్యలు చేశారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. నిర్మాణాత్మక చర్చ జరగాలంటే జగన్‌మోహన్ రెడ్డి వచ్చే అసెంబ్లీ సమావేశాలకు రావాలన్నారు. జగన్ అసెంబ్లీలో మాట్లాడాలి తప్ప ఇంట్లో మాట్లాడితే ఎలా అని ప్రశ్నించారు. ప్రధాన ప్రతిపక్ష హోదా కోసం జగన్ మరో మూడున్నరేళ్లు ఆగాల్సిందే అంటూ వ్యాఖ్యలు చేశారు. ప్రతిపక్ష నాయకుడుగా జగన్ అసెంబ్లీలో ప్రజల అంశాలను ప్రస్తావించవచ్చని.. సబ్జెక్టును బట్టి వాళ్ళకు సమయం ఇస్తామని తెలిపారు. వచ్చే అసెంబ్లీ

2 లో

## అబుదాబిలో పారిశ్రామిక వేత్తలతో వరుస భేటీ

విశాఖపట్నంలో నవంబర్ 14, 15వ తేదీల్లో జరిగే భాగస్వామ్య సదస్సుకు రావాలని ఈ సందర్భంగా వారిని సీఎం చంద్రబాబు ఆహ్వానించారు. ఈ నేపథ్యంలో ఏపీలో త్వరలో పర్యటిస్తామని, పెట్టుబడులపై ఆలోచన చేస్తామని పారిశ్రామిక ప్రతినిధులు చెప్పారు. అలాగే.. అబుదాబి నేషనల్ ఆయిల్ కంపెనీ ప్రతినిధులతోనూ సీఎం చంద్రబాబు భేటీ అయ్యారు. భారతదేశంలో తమ వ్యాపారాన్ని విస్తరించేందుకు ఆసక్తి చూపించారు ఏడీఎన్ఓసీ ప్రతినిధులు. ఆంధ్రప్రదేశ్‌లో ఇంధన రంగంలో ఉన్న పెట్టుబడి అవకాశాలను వారికి వివరించారు సీఎం. దక్షిణాసియాకు చేరువగా సుదీర్ఘ తీర ప్రాంతం కలిగిన వ్యూహాత్మక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని తెలిపారు ముఖ్యమంత్రి. పెట్రో కెమికల్ కంపెనీలు కార్యకలాపాలు నిర్వహించేందుకు అవకాశం ఉందని వివరించారు. అనంతరం అబుదాబీలోని పారిశ్రామిక వేత్తలతో నెట్‌వర్క్ లంచ్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు బృందం పాల్గొన్నారు. నెట్‌వర్క్ లంచ్‌లో జీ-42 సీఈవోతో, ఏడీఐసీ గ్లోబల్ హెడ్ లలిత్ అగర్వాల్, ఐహెచ్‌సీ సీఈవో అజయ్ భాటియా, డబ్ల్యూఐవో బ్యాంక్ సీఈవో జయేష్ పాటిల్, పాలిగాన్ మార్ఫిక్ సీఈవో జయంతి కనాని, ట్రక్కర్ సీఈవో గౌరవ్ బిశ్వాస్, పాలసీ బజార్ గ్రూప్ సీఈవో యశిష్ దహియా, ఇన్స్యూరెన్స్ మార్కెట్ సీఈవో అవినాష్, ఇన్సార్ట్స్ సీఈవో అజార్ ఇక్బాల్, జీఐఐ సీఈవో పంకజ్ గుప్తా, నూన్ సీఈవో ఫరాజ్ ఖలీద్, ఇన్సెప్షన్ సీఈవో ఆశీష్ కోషి, తదితరులు పాల్గొన్నారు.పెట్టుబడులపై సీఎం చంద్రబాబు ప్రజెంటేషన్

దుబాయ్ వేదికగా పెట్టుబడుల సాధనలో భాగంగా చేపట్టిన రోడ్డుషోలో ఏపీపై సీఎం చంద్రబాబు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌కు అద్భుతంగా రెస్పాండ్ అయ్యారు యూఏఈ పారిశ్రామికవేత్తలు. సీఎం ప్రజెంటేషన్‌కి స్టాండింగ్ ఓవేషన్ ఇచ్చారు పారిశ్రామికవేత్తలు. ఏపీలో ఉన్న అవకాశాలను వివరిస్తూ... పెట్టుబడిదారులకు భరోసా ఇచ్చేలా ముఖ్యమంత్రి ప్రసంగించారు. వ్యవసాయం మొదలుకుని టెక్నాలజీ వరకు... గనులు మొదులుకుని స్పేస్ టెక్నాలజీ వరకు... చిప్ మొదలుకుని షిప్ బిల్డింగ్ వరకు రాష్ట్రంలో ఉన్న అవకాశాలను వివరించారు ముఖ్యమంత్రి. పెట్టుబడుల గురించే కాకండా... ప్రజా సంక్షేమం కోణంలో చేస్తున్న పాలనాంశాల గురించి వివరించారు సీఎం. రాష్ట్రానికి వస్తోన్న భారీ పెట్టుబడుల గురించి ప్రత్యేకంగా ప్రస్తావించారు ముఖ్యమంత్రి చంద్రబాబు.

## క్రీడా రంగంలో ఏపీ - ఆస్ట్రేలియా జట్టుకు లోకేష్ ప్రయత్నం

అభివృద్ధికి సహకరించాలని కోరారు. గ్రామీణ ఆరోగ్య సంరక్షణ, తాగునీటి సరఫరాపై ఉమ్మడి పరిశోధనలు చేపట్టాలని టాస్మానియా వర్సిటీ ప్రతినిధులకు మంత్రి నారా లోకేష్ కోరారు. కాగా.. సిడ్నీ, మెల్బోర్న్, టాస్మానియా నగరాల్లో అనేక పరిశ్రమల ప్రతినిధులతో కూడా మంత్రి సమావేశాలు నిర్వహించనున్నట్లు సమాచారం. ఏపీ అభివృద్ధి, ఉద్యోగావకాశాల సృష్టే లక్ష్యంగా మంత్రి లోకేష్ ఆస్ట్రేలియా పర్యటన కొనసాగుతోంది.

## అలర్ట్‌గా ఉండండి.. ప్రజలు ఇబ్బంది పడొద్దు

మున్సిపాలిటీల్లో 24 గంటలు పనిచేసేలా కాల్ సెంటర్ అందుబాటులో ఉండాలని తెలిపారు. ప్రైవేట్ మినరల్ వాటర్ ప్లాంట్‌లను కూడా ఎప్పటికప్పుడు తనిఖీలు చేయాలని ఆదేశించారు. అలాగే పోలీసు, వైద్యారోగ్య శాఖ సిబ్బందితో సమన్వయం చేసుకుని ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని మున్సిపల్ కమిషనర్లకు మంత్రి నారాయణ సూచనలు చేశారు. ఈ టెలికాన్ఫరెన్స్‌లో మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్, డైరెక్టర్ సంపత్ కుమార్ పాల్గొన్నారు.కాగా.. బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర అల్పపీడనం బలహీనపడింది. ఉత్తర తమిళనాడు, దక్షిణ అంతర్గత కర్ణాటక ప్రాంతాల్లో అల్పపీడనం కొనసాగుతోంది. ఇది రాబోయే 24 గంటల్లో దక్షిణ అంతర్గత కర్ణాటక దిశగా కదులుతూ మరింత బలహీనపడే అవకాశం ఉంది. దీని ప్రభావంతో రాష్ట్రంలో విస్తృతంగా వర్షాలు పడనున్నాయని విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ తెలిపారు. దక్షిణ కోస్తా, రాయలసీమలో మోస్తరు వర్షాలు పడనుండగా.. ప్రకాశం, నెల్లూరు, కర్నూలు, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురవనున్నాయ్నారు. తీరం వెంబడి 30-50 కి.మీ వేగంతో ఈదురుగాలులు వీస్తాయని చెప్పారు. శిథిలావస్థలో ఉన్న నిర్మాణాల్లో ఉండరాదని.. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రఖర్ జైన్ హెచ్చరికలు జారీ చేశారు.

## దాన్ని బట్టే వైసీపీ సభ్యుల అనర్హతపై నిర్ణయం: డిప్యూటీ స్పీకర్

సమావేశాలు జరిగిన రోజులను బట్టి వైసీపీ సభ్యులు అనర్హత పరిధిలోకి వస్తారా లేదా అనేది నిర్ణయం అవుతుందని వెల్లండించారు. 60 పనిదినాలు హాజరు కాకపోతే రాజ్యాంగం చెప్పినట్టు నడుచుకోవాలని స్పష్టం చేశారు. చంద్రబాబు ఆఖరి రెండేళ్లు సభకు రాలేదని కొంత మంది మాట్లాడటం కరెక్ట్ కాదని డిప్యూటీ స్పీకర్ అన్నారు.
పవన్ కళ్యాణ్‌పై...భీమవరం డీఎస్పీ వ్యవహారానికి సంబంధించి డిప్యూటీ స్పీకర్ మాట్లాడుతూ.. తాను పవన్ కళ్యాణ్ అభిమానినని.. పవన్ ఫ్యాన్స్ తనను అపార్థం చేసుకున్నారని భావిస్తున్నట్లు తెలిపారు. డీఎస్పీ పనితీరుపై తనకు ఎటువంటి ఫిర్యాదులు రాలేదని... .డిప్యూటీ సీఎంకు ఎటువంటి సమాచారం ఉందో తెలియదన్నారు. తన పరిధిలో ఉన్న డీఎస్పీ పనితీరు తనకు తెలుసు కనకనే సమర్థించినట్లు చెప్పుకొచ్చారు. భీమవరం సబ్ డివిజన్‌కు ఇటీవలే బెస్ట్ క్రైమ్ కంట్రోల్ అవార్డు వచ్చిందన్నారు. డీఎస్పీపై వచ్చిన ఆరోపణల మీద తనకు వచ్చిన సమాచారం తప్పై ఉండవచ్చని... పవన్‌కు వచ్చిన ఫిర్యాదులు రైట్ అయి ఉండవచ్చన్నారు. విచారణలో అన్నీ తేలుతాయని చెప్పుకొచ్చారు. 'ఆయన డిప్యూటీ సీఎం.... నేను డిప్యూటీ స్పీకర్ కనుక డిప్యూటీ కామన్ అనుకుంటున్నారు. ఆయన ఉపముఖ్యమంత్రి, ఒక పార్టీకి అధినేత....నేను డిప్యూటీ స్పీకర్ మాత్రమే. ఉండి ఎమ్మెల్యేగానే డీఎస్పీ ఇష్యూలో నేను స్పందించాను' అంటూ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణం రాజు పేర్కొన్నారు.



**సత్తెనపల్లి నియోజకవర్గం** సత్తెనపల్లి పట్టణం వేణుగోపాల స్వామి గుడి ప్రాంగణం నందు. తాళ్లూరి వారి పుష్పాలంకరణ వేడుకకు హాజరయ్యి చిన్నారిని ఆశీర్వదించిన.సత్తెనపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు. శ్రీ కన్నా లక్ష్మీనారాయణ గారు ఈ కార్యక్రమం లో వివిధ హెూదాల్లో వున్న రాష్ట్ర జిల్లా నియోజకవర్గ పట్టణ వార్డు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## తీరప్రాంతంలో భారీ వర్షాలు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి-అధికారులు హెచ్చరిక





**వేటపాలెం ?క్రైమ్ కౌంటర్ రిపోర్టర్ రత్నం**బాపట్ల జిల్లా: చీరాలలో ఇటీవలి వర్షాల ప్రభావంతో చీరాల వాడరేవు నుండి పొట్టి సుబ్బయ్యపాలెం వరకు సముద్రం ఉప్పొంగుతూ ఉంది. అలలు ఎగసిపడటం వలన తీరప్రాంతంలో తీవ్రమైన గుంతలు ఏర్పడుతున్నాయని అధికారులు తెలిపారు.
ప్రజల భద్రత కోసం రెవెన్యూ, పోలీసు శాఖల ఆధ్వర్యంలో తీరప్రాంతాల్లో ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేశారు. అలాగే ప్రమాదాలు జరగకుండా సూచనా బోర్డులు, హెచ్చరిక ఫ్లెక్సీలు కూడా అమర్చబడ్డాయి.
స్థానిక వీఆర్వో ఫక్రుద్దీన్, రెవెన్యూ అధికారులు శివన్నారాయణ, సాగర్ మిత్ర లక్ష్మీనారాయణ తదితరులు ప్రాంతాన్ని పర్యటించి పరిస్థితిని పర్యవేక్షిస్తున్నారు. అలాగే పొలాల్లో నిల్వైన వర్షపు నీటిని సముద్రంలోకి తరలించే చర్యలు అధికారులు చేపట్టారు. పర్యాటకులు, స్థానికులు సముద్రానికి దగ్గరగా వెళ్లకూడదని, ముఖ్యంగా పిల్లలు మరియు మత్స్యకారులు జాగ్రత్తగా ఉండాలని అధికారులు సూచించారు. మెరైన్ కానిస్టేబుళ్లు, స్థానిక వీఆర్వోలు మరియు రెవెన్యూ సిబ్బంది సమన్వయంతో




తీరప్రాంతంలో పహారా నిర్వహిస్తూ ప్రజల భద్రతపై నిత్యం పర్యవేక్షణ కొనసాగిస్తున్నారు.

## రామవరం లో హెూరెత్తిన రచ్చబండ



**బిక్కవోలు క్రైం కౌంటర్. అక్టోబర్ 23** రామవరంలో కోటి సంతకాల ప్రజా ఉద్యమం – రచ్చబండ నిర్వహణ.మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణపై ప్రభుత్వ మెడలు వంచుతాం ప్రజా ఉద్యమానికి సంతకాల మద్దతు పేద విద్యార్థుల భవిష్యత్తుకు వైయస్‌ఆర్‌సీపీ అండ
పార్టీ గ్రామ కమిటీతో పాటు పలు విభాగాల కమిటీలు నియామకం అధిక సంఖ్యలో హాజరైన గ్రామస్తులు, పార్టీ శ్రేణులు వర్షాన్ని సైతం లెక్కచేయకుండా రచ్చబండ సభకు పెద్ద ఎత్తున హాజరైన గ్రామస్తులు, వైయస్‌ఆర్‌సీపీ శ్రేణులు. ఏ పార్టీలోనైనా కార్యకర్తల కష్టంతో పదవులు పొందిన వారే స్వార్థ రాజకీయాల కోసం పార్టీలు మారుతారు, కార్యకర్తలు మాత్రం మారరని అనపర్తి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి పేర్కొన్నారు.
బుధవారం సాయంత్రం రామవరం గ్రామంలో స్వర్గీయ సత్తి వీర్రెడ్డి ఇంటి వద్ద జరిగిన కోటి సంతకాల రచ్చబండ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సత్తి సుబ్బిరెడ్డి అధ్యక్షత వహించారు. మొదటగా స్వర్గీయ సత్తి వీర్రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం మండల పార్టీ కన్వీనర్ సత్తి రామకృష్ణారెడ్డి(రాంబాబు) అధ్యక్షతన రచ్చబండ సభ జరిగింది.
వర్షం వస్తున్నా లెక్కచేయకుండా రామవరం గ్రామంలో భారీగా హాజరైన నాయకులు, కార్యకర్తలు పార్టీ పట్ల ఉన్న నిబద్ధతకు నిదర్శనం. కార్యకర్తల రెక్కల కష్టం మీద పదవులు పొందిన వారే స్వార్థ రాజకీయాల కోసం పార్టీలు మారుతారు – కార్యకర్తలు మాత్రం కాదు. ఈరోజు రామవరం రచ్చబండ సభ ఆ నిజాన్ని మరోసారి రుజువు చేసిందన్నారు.
తాను పోటీ చేసిన ప్రతి ఎన్నికలో రామవరం ప్రజలు తనకు మెజారిటీ ఇచ్చి వెన్నుదన్నుగా నిలిచారని తెలిపారు.
నా ఐదేళ్ల పదవీకాలంలో రామవరం గ్రామాన్ని గణనీయంగా అభివృద్ధి చేశాను. మళ్లీ శాసనసభ్యుడిగా అవకాశం ఇస్తే రామవరం గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసి ప్రజల విశ్వాసానికి ప్రతిఫలం ఇస్తానన్నారు.
రాష్ట్ర రెడ్డి కార్పొరేషన్ మాజీ డైరెక్టర్, మండల పార్టీ కన్వీనర్, సత్తి రామకృష్ణారెడ్డి(రాంబాబు) మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం చేపట్టినటచేపడుతున్నఈ ప్రజా వ్యతిరేక విధానాలను తీవ్రంగా విమర్శించారు. ప్రజల ఆకాంక్షలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న ఈ ప్రభుత్వం రోజురోజుకీ ప్రజా వ్యతిరేకంగా మారుతోంది. వైయస్‌ఆర్‌సీపీ మాత్రమే ప్రజల హక్కుల కోసం కృషి చేస్తుంది" అని అన్నారు.
ఈ కార్యక్రమంలో సబ్బెళ్ళ కృష్ణారెడ్డి (అనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, తూర్పుగోదావరి జిల్లా వైయస్‌ఆర్‌సీపీ అధికార ప్రతినిధి), ఆదాడి చి. సత్యనారాయణ (మాజీ వైస్ చైర్మన్), చింతా సునీల్ రెడ్డి (రాష్ట్ర ఐటీ విభాగం కార్యదర్శి), గుడిమెట్ల వెంకటరెడ్డి (పీహెచ్సీ అభివృద్ధి కమిటీ మాజీ చైర్మన్), నాయకులు లంక పెద్ద సత్యనారాయణ, టేకి బాబురావు, టేకి వీర్రాఘవ, లంక శ్రీను, కర్రి గాంధీ రెడ్డి తదితర వైయస్‌ఆర్‌సీపీ శ్రేణులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ లీగల్ సెల్ కన్వీనర్ , న్యాయవాది చిలువూరు నాగరాజు మాదిగ విమర్శ

**మంగళగిరి అక్టోబర్ 23 జిల్లా ప్రతినిధి క్రైమ్ కౌంటర్ న్యూస్** అంబేద్కర్ భవన్ లో జరిగిన ఎమ్మార్పీఎస్ ప్రజాసంఘాల రౌండ్ టేబుల్ సమావేశంలో ఎమ్మార్పీఎస్ లీగల్ సెల్ కన్వీనర్ న్యాయవాది చిలువూరు నాగరాజు మాదిగ మాట్లాడుతూ
విశ్వ విఖ్యాత ప్రజాస్వామ్య భారత దేశంలో ప్రపంచ మేధావి బాబా సాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగ సర్వమత సమానత్వ స్ఫూర్తికి విరుద్ధంగా ప్రధాని మోడీ ప్రవర్తిస్తుండటం వలనే ఆధునిక యుగంలో కూడా ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా భారత దేశంలో మూలవాసులైన దళితులపై నిత్య కృత్యం అయ్యాయని ఆయన విమర్శించారు. ముందుగా ఈ సమావేశానికి ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో స్టేట్ కో కన్వీనర్ ఏటుకూరి విజయ్ కుమార్ మాదిగ అధ్యక్షతన
జరిగింది. అనంతరం నాగరాజు మాదిగ ప్రసంగిస్తూ దేశ ప్రధాన మంత్రి ప్రవర్తన హిందూ మనువాదానికి,/హిందూమతోన్మదానికి , సనాతనవాదానికి అనుకూలంగా మద్దతుగా ఉండటం వలనే దేశంలో మూలవాసుల దళిత గిరిజన బహుజనుల ,క్రైస్తవ ,ముస్లిం మైనారిటీలపై దాడులు నిత్య కృత్యం జరుగుతున్నాయని చిలువూరు నాగరాజు మాదిగ ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రస్తుత ఆధునిక వైజ్ఞానిక యుగంలోనూ అంబేద్కర్ రాజ్యాంగ సర్వ మత సమానత్వ స్ఫూర్తికి ఇది గొడ్డలిపెట్టు అన్నారు.
ఈ నేపథ్యంలో అంబేద్కర్ వాది దళిత సామాజిక వర్గానికి చెందిన భారత సమాజ సమానత్వ స్ఫూర్తి సుప్రీమ్ కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయ్ పై హిందూ మతోన్మాది, సనాతనవాది దాడి యత్నం భారత ప్రజాస్వామ్య వ్యవస్థపై , న్యాయవ్యవస్థపై , అంబేద్కర్ రాజ్యాంగ స్ఫూర్తిపై దాడిగా చిలువూరు నాగరాజు మాదిగ అభివర్ణించారు. ఇది భారత విశ్వ మానవ సౌభ్రాతృత్వాన్ని మాయని మచ్చ అన్నారు.
సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయ్ సుప్రీమ్ కోర్టు అంబేద్కర్ వాదాన్ని అంబేద్కర్ రాజ్యాంగ స్ఫూర్తిని బలపరుస్తుండటం కీర్తించడం వలననే



అత్యున్నత సుప్రీమ్ కోర్టు ప్రధాన న్యాయమూర్తి పీఠాన్ని ఒక దళిత సామాజిక వర్గానికి చెందిన అంబేద్కర్ అధిష్టించడాన్ని ఓర్వలేకనే మను వాదులు, హిందూమతోన్మాదులు సహనం కోల్పోయి భౌతిక దాడులకు దిగడం క్షమించరాని వైపరీత్యం అని నాగరాజు మాదిగ అన్నారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో కూడా చంద్రబాబు ముఖ్యమంత్రిత్వంలోని కూటమి ప్రభుత్వ హయాంలోకూడా దళితు గిరిజనులపై మనువాదుల, హిందూ మతోన్మాదుల దాడులు ఎక్కువ అయ్యాయని సాక్షాత్తు డిప్యూటీ సీఎం ప్రాతినిధ్యం వహిస్తున్న పిఠాపురం నియోజక వర్గం లో సైతం దళిత, గిరిజనులపై వారి దాడులు దళిత గిరిజన మనుగడను ప్రశ్నార్థకం చేస్తున్నాయన్నారు. అధికారంలో ఉన్న టీడీపీ ,జనసేన పార్టీలు కేంద్రంలోని బీజేపీకి బి టీములుగా వ్యవహరిస్తున్నాయన్నారు.ఇప్పటికైనా ప్జాస్వామిక వాదులు , అంబేద్కర్ వాదులు,దళిత గిరిజన ప్రజాసంఘాల నాయకులు ప్రతినిధులు ఈ సంక్లిష్ట సమయంలో తమ గురుతర బాధ్యతను గుర్తెరిగి తమ జాతి రక్షణకు నడుం కట్టాలన్నారు. అందుకు రాజీలేని పోరాటం చేయాలని అందుకు కేంద్రం రాష్ట్రంలో అధికారంలో ఉన్న మనువాద పార్టీలను సాగనంపాలని చిత్తు చిత్తుగా ఓడించాలని హితవు పలికారు.

# భారీ వర్షాలు నేపథ్యంలో వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

## ఆరోగ్య విస్తరణ అధికారి శిఖా శాంసన్





**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు క్రోసూరు న్యూస్ :** వాతావరణ శాఖ హెచ్చరిక నేపథ్యంలో ఏవైనా ఆరోగ్య సంబంధ అత్యవసర పరిస్థితులు తలెత్తినప్పుడు తక్షణ వైద్య స్పందన ఇవ్వటానికి వైద్య సిబ్బంది పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉండాలని ఆరోగ్య విస్తరణ అధికారి శిఖా శాంసన్ గురువారం తెలిపారు. పల్నాడు జిల్లా క్రోసూరు మండలం ఆవులువారిపాలెం సబ్ సెంటర్ ను ఆయన సందర్శించి వైద్య సిబ్బందిని ఉద్దేశించి పై విధంగా పేర్కొన్నారు. గర్భిణీ స్త్రీలు, శిశువుల పట్ల వర్షాలు నేపథ్యంలో ముందు జాగ్రత్తలు పాటించాలన్నారు వ్యవసాయ పనులకు వెళ్లే సమయంలో ప్రజలు చెట్ల కింద ఉండరాదని, ఆ సమయంలో పిడుగుపాటుకు గురయ్యే అవకాశం ఉందని తెలిపారు జ్వరాలు వాంతులు విరోచనాలు సంభవిస్తే తక్షణమే సమీపంలోని ఆరోగ్య కార్యకర్తకు ఆశా కార్యకర్తలకు తెలియజేయాలని ఆయన పేర్కొన్నారు పరిసరాల పరిశుభ్రత పాటించాలని, దోమతెరలు వాడాలని, ప్రతి శుక్రవారం డ్రైడే ఫ్రైడే పాటించాలని ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్త శైలజ ఆశా కార్యకర్త సైదాబీ తదితరులు పాల్గొన్నారు

# కార్యకర్తల అభ్యున్నతికి కృషి చేస్తాం

### ప్రతి కార్యకర్తకు అండగా ఉంటాం - గ్రామ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బూతుకూరి సుబ్బారెడ్డి



**(బెల్లంకొండ)( క్రైమ్ కౌంటర్) (నాయక్)** మండలంలోని నంది రాజుపాలెం గ్రామంలో వైయస్సార్ కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు బూతుకూరి సుబ్బారెడ్డి కార్యకర్తల ఉద్దేశించి మాట్లాడారు గ్రామంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని నాయకుల అందరితో కలుపుకొని పోతూ పార్టీలో విభేదాలు లేకుండా పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ కార్యకర్తలు అందరికీ అండగా ఉంటామని తెలిపారు రానున్న 2029 సార్వత్రిక ఎన్నికల నాటికి పెదకూరపాడు నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే శంకర్రావు గెలుపు కోసం మరియు రాష్ట్రంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ముఖ్య మంత్రిని చేసేంతవరకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని మీడియా సమావేశంలో తెలిపారు

# ప్రతి కుటుంబానికి సొంతిల్లు - కూటమి ప్రభుత్వం లక్ష్యం

**నరసరావుపేటలో 217 టిట్కో గృహాల స్వాధీనం**

**పండుగలాగా టిక్కో గృహాల పంపిణీ**

**అభివృద్ధిలో పరుగులు పెడుతున్న నరసరావుపేట నియోజకవర్గం**

**ముఖ్యఅతిథిగా పాల్గొన్న నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు**




నరసరావుపేట, అక్టోబర్ 23, 2025:

**క్రైమ్ కౌంటర్ పల్నాడు జిల్లా బ్యూరో యం. రవి** నరసరావుపేట మున్సిపల్ పరిధిలోని 217 టిట్కో గృహాలను లబ్ధిదారులకు స్వాధీనం చేసే కార్యక్రమం గురువారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు ముఖ్య అతిథిగా పాల్గొని, ఈ ప్రాజెక్టు విజయవంతం కావడంలో తన నిబద్ధతను ప్రదర్శించారు. పల్నాడు జిల్లా కలెక్టర్ కృత్తిక శుక్లా, ఉమ్మడి కూటమి నేతలు, కార్యకర్తలు, మరియు లబ్ధిదారులు భారీ సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం టిట్కో గృహాల ప్రాజెక్టును నిర్లక్ష్యం చేసి, లబ్ధిదారుల పేర్లను మార్చడం వంటి అక్రమాలకు పాల్పడిందని విమర్శించారు. "ఉమ్మడి కూటమి ప్రభుత్వం గడిచిన 16 నెలల్లో టిట్కో గృహ సముదాయాన్ని అత్యంత సుందరంగా తీర్చిదిద్దింది. సీసీ రోడ్లు, సబ్‌స్టేషన్, డ్రైనేజీ, మరియు పరిశుభ్రత వంటి సౌకర్యాలను కల్పించాము. గతంలో అసాంఘిక శక్తులకు నిలయంగా ఉన్న ఈ గృహాలను నివాసయోగ్యంగా మార్చాము," అని ఆయన తెలిపారు.

నవంబర్ 2025లో మిగిలిన గృహాలను కూడా లబ్ధిదారులకు అందజేస్తామని, కోర్టు కేసుల్లో ఉన్న 270 గృహాల విషయంలో కూడా త్వరలోనే పరిష్కారం చూపి వాటిని స్వాధీనం చేస్తామని హామీ ఇచ్చారు. "ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 16 నెలల్లో రాష్ట్రంలో ప్రశాంత వాతావరణం నెలకొంది. సంక్షేమం మరియు అభివృద్ధిని సమన్వయం చేస్తూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తున్నారు," అని ఆయన పేర్కొన్నారు.

రాష్ట్ర అభివృద్ధిలో విజన్ 2047

రాష్ట్రంలో సాంకేతిక మరియు పారిశ్రామిక అభివృద్ధి కోసం చేపడుతున్న చర్యలను హైలైట్ చేశారు. "విజన్ 2047లో భాగంగా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నాము అని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు అన్నారు . విశాఖపట్నంలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు దీనికి ఒక ఉదాహరణ," అని ఆయన తెలిపారు. అలాగే, సూపర్ జీఎస్టీ మరియు సూపర్ సేవింగ్ పథకాల ద్వారా ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరుస్తున్నామని, నరసరావుపేట నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి పనులు చేపడుతున్నామని ఆయన వివరించారు.

జేఎన్టీయూ కళాశాల అభివృద్ధి

నరసరావుపేటలోని జేఎన్టీయూ కళాశాలలో పెండింగ్‌లో ఉన్న పనులను పూర్తి చేసి, విద్యార్థులకు హాస్టల్ సౌకర్యాలతో సహా కళాశాలను సమగ్రంగా తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. "మా లక్ష్యం నియోజకవర్గ ప్రజలకు అన్ని రంగాల్లో అభివృద్ధిని అందించడం," అని ఆయన పునరుద్ఘాటించారు.

జిల్లా కలెక్టర్ కృత్తిక శుక్లా ప్రశంస

పల్నాడు జిల్లా కలెక్టర్ కృత్తిక శుక్లా మాట్లాడుతూ ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు కృషి ఫలితంగానే టిట్కో గృహాల స్వాధీన కార్యక్రమం విజయవంతమైందని కొనియాడారు. "ప్రతి కుటుంబానికి సొంతిల్లు అనే ఆకాంక్షతో ప్రారంభించిన ఈ ప్రాజెక్టు లబ్ధిదారులకు గొప్ప వరంగా నిలుస్తుంది. నరసరావుపేటలో నిర్మించిన టిట్కో గృహాలు రాష్ట్రంలోని ఇతర గృహ సముదాయాల కంటే సౌకర్యవంతంగా ఉన్నాయి," అని ఆమె అన్నారు. ప్రభుత్వం తరపున ఈ గృహ సముదాయాల వద్ద ప్రతిరోజు పోలీస్ పెట్రోలింగ్, మౌలిక సదుపాయాల పర్యవేక్షణ నిరంతరం ఉంటుందని ఆమె హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ, మున్సిపల్ కమిషనర్, ఉమ్మడి కూటమి నేతలైన కపిలవాయి విజయ్ కుమార్, నాగసరపు సుబ్బరాయ గుప్తా, రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు, గూడూరు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.


ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు నాయకత్వంలో నరసరావుపేట నియోజకవర్గం అభివృద్ధి పథంలో దూసుకెళ్తోంది. టిట్కో గృహాల స్వాధీన కార్యక్రమం ద్వారా పేదలకు సొంత ఇంటి కలను నెరవేర్చడంతో పాటు, సమగ్ర అభివృద్ధి కార్యక్రమాలతో నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతున్నారు.

# బొర్రా శివకుమారి మరణం పార్టీకి తీరని లోటు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ :



**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు అచ్చంపేట న్యూస్ :** అచ్చంపేట మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బొర్రా లక్ష్మీనారాయణ కోడలు బొర్రా శివకుమారి అనారోగ్యంతో మరణించినారు ఆ విషయం నాయకులు ద్వారా తెలుసుకున్న పెదకూరపాడు శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ గ్రామ నాయకులు వెనిగండ్ల కోటయ్యకు ఫోన్ ద్వారా వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు, ఆమె భౌతికాయానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ ప్రతినిధులు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నందిగం ఆశీర్వాదం, క్రోసూరు మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ రాయుడి సాంబశివుడు, వెనిగండ్ల కోటయ్య, ఎడ్లపల్లి బుజ్జిబాబు, తాళ్లూరి సుబ్బారావు, తాళ్లూరి కృష్ణ, మండల సేవక్ కోటచంటి, నెల్లూరి కొండయ్య, బంకా నాగరాజు తదితరులు నివాళులర్పించినారు.


# అధినేత చంద్రబాబు కష్టం, అవినీతి నాయకుల పాలు



**మాగులూరి భానుప్రకాష్ : పల్నాడు జిల్లా** 75 ఏళ్ళ వయసులో నిత్య శ్రమ జీవి ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు.. ఒక అసమాన దార్శనికుడు.. పెట్టుబడుల కోసం, యువత భవిత కోసం, రాజధాని అమరావతో కోసం కాలికి బలపం కట్టుకొని ఒక నిత్య విద్యార్థిలా అహర్నిశలు, కఠోర దీక్షతో శ్రమిస్తున్న ఆయన్ను ప్రజలు ఒక వైపు చూస్తుంటే.. మరోవైపు కనీసం సమాజం, ప్రజాస్వామ్యం, క్రమశిక్షణకు కనీస అర్థం తెలియని వారు తెల్ల చొక్కా లేసుకొని నాయకుల్లా చెలామణి అవుతూ అడ్డగోలు పెత్తనాలు చేస్తూ, అదుపు లేక అవినీతిని వ్యవస్థీకృతం చేసి తిలా పాపం తలా పిడికెడు అన్న చందాన పార్టీ ప్రతిష్టకు, చంద్రబాబు నాయుడు గారితో పాటు, నిస్వార్థంగా పనిచేసిన కార్యకర్తల కష్టానికి, భవిష్యత్తుకు తూట్లు పొడుస్తున్నారు.. పార్టీ నాయకుడైతే అవినీతికి లైసెన్స్ అందినట్లా. ప్రభుత్వ అధికారులను గ్రామస్థాయి అవినీతిపరులు బెదిరించే స్థాయికి వ్యవస్థలు దిగజారితే.. ఇది దగ్గరగా గమనిస్తున్న ప్రజలు, కార్యకర్తలు మళ్ళీ పార్టీ ని నమ్మి గెలిపిస్తారా? తరం మారింది. అధికార పార్టీలో తప్పులు, కఠిన నిర్ణయాలతో సమీక్షించుకోవాలి. పార్టీలను నడిపించేది ప్రజాభిమానమే.. అది కేవలం నియాయితీ, క్రమశిక్షణతో కూడిన నాయకత్వంతోనే సాధ్యం. తెలుగుదేశం ఓడిన ప్రతిసారీ కారణం క్రింది స్థాయి అడ్డగోలు నాయకత్వం, అవినీతి.. తిరిగి గెలిచిన ప్రతీసారి కారణం నిస్వార్థ కార్యకర్తల కష్టం, శ్రమ.. ఆలోచించండి. తెలుపు వేసుకున్న చొక్కాల్లో కాదు.. చేసే పనుల్లో కనిపించాలి.

# సత్తెనపల్లి పట్టణం తాలూకా సెంటర్ నందు నూతనంగా ఏర్పాటు చేసిన బస్సు షెల్టర్ ను ప్రారంభించిన శాసనసభ్యులు శ్రీ కన్నా లక్ష్మి నారాయణ గారు





**సత్తెనపల్లి నియోజకవర్గం** అభివృద్ధితో సత్తెనపల్లి అన్ని దిశల ముందుకు దూసుకుపోతుంది

సత్తెనపల్లి తాలూకా సెంటర్ లో దశాబ్దాల తరబడి పట్టణ, పరిసర ప్రాంతాల ప్రయాణికులు ఎండ లో ఎండుతు,వానకి తడుస్తూ,చలి కి వణుకుతూ,బస్ ల కోసం నీడ లేక..కూర్చునే వసతి లేక ప్రజలు అల్లాడి పోయారు

రెయిన్బో యాడ్స్ వారి సహకారంతో నూతన బస్సు షెల్టర్ను నిర్మించాం

తాలూకా సెంటర్ బస్ షెల్టర్ ఏర్పాటు చేయడం పట్ల సత్తెనపల్లి పట్టణ పరిసర ప్రాంత ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు

ఈ అవకాశాన్ని ప్రయాణికులంతా సద్వినియోగం చేసుకోవాలని కోరుతున్నాము

నూతనంగా ఏర్పాటు చేసిన బస్సు షెల్టర్ లో ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా చూడాలని పోలీసు వారిని కోరుతున్నాము

ఈ కార్యక్రమం లో వివిధ హొదాల్లో వున్న రాష్ట్ర జిల్లా నియోజకవర్గ పట్టణ వార్డు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ఎడుఐకాన్ అవార్డును అందుకున్న బొల్ల మారుతీ ప్రసాద్!!




**పెద్దవడుగూరు, (క్రైమ్ కౌంటర్ న్యూస్ రాము రిపోర్టర్)** విద్యారంగంలో విశేష కృషి చేస్తున్న శ్రీ సరస్వతి హైస్కూల్ కరస్పాండెంట్ బొల్ల మారుతీ ప్రసాద్ కి ఈ ఏడాది "స్కూల్ ఆఫ్ వండర్ కిడ్స్, నిషా అపుస్మా, ట్రస్మా తో కలసి మల్ల బ్యూరో ఆఫ్ చైల్డ్ ఎడ్యుకేషన్ డెవలప్మెంట్ వారు దేశవ్యాప్తంగా అందించే ఎడుఐకాన్ 2025 అవార్డును 23-10-2025 న విశాఖపట్నం లోని హెూటల్ ఫెయిర్ ఫీల్డ్ మ్యారియట్ నందు విశాఖపట్నం పార్లమెంట్ సభ్యులు శ్రీ మతుకుమిల్లి శ్రీ భరత్, నిసా అధ్యక్షులు కులభూషణ్ శర్మ, అపుస్మా చీప్ మెంటర్ క్రిష్ణారెడ్డి, మల్లు బ్యూరో అధ్యక్షులు మల్లు రాము నాయుడు మల్లు శ్రీవాణి గార్ల చేతులమీదుగా అవార్డు అందుకోవటం జరిగింది. ఈ సందర్భంగా అవార్డు గ్రహిత మారుతీ ప్రసాద్ గారిని పలువురు మిత్రులు బంధు వులు శ్రేయో భిలాషులు అభినందనలు తెలియచేశారు.

# మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ

## రాష్ట్ర పంచాయతీరాజ్ విభాగ సంయుక్త కార్యదర్శి ఇరిగిదిండ్ల. లాజర్ ఆధ్వర్యంలో ఒప్పిచర్ల లో రచ్చబండ కార్యక్రమం

**క్రైం కౌంటర్ కారంపూడి రిపోర్టర్ దివాకర్** మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహనరెడ్డి ఆదేశాల మేరకు పల్నాడు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ శాసనసభ్యులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమం కారంపూడి మండలం ఒప్పిచర్ల గ్రామంలో గురువారం జరిగిందని రాష్ట్ర పంచాయతీరాజ్ విభాగ సంయుక్త కార్యదర్శి ఇరిగిదిండ్ల లాజర్ మీడియా ద్వారా తెలియజేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన కోటి సంతకాల సేకరణలో ప్రజలందరూ భాగస్వాములు కావాలి అని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో పేద విద్యార్థుల కొరకు జిల్లాకు ఒక మెడికల్ కళాశాల చొప్పున17 మెడికల్ కాలేజీలకు అనుమతి తీసుకు రావడం జరిగిందని అన్నారు. మెడికల్ కళాశాలలు ప్రైవేటీకరణకు కూటమి ప్రభుత్వం జారీ చేసిన జీవోను రద్దుచేసి అంతవరకు పోరాటం ఆగదని ఈ సందర్భంగా



తెలియజేశారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఇరిగిదిండ్ల రమణ కొండలు, కాటా శ్రీను, కూరాకుల మల్లికార్జున, పాలకీర్తి శ్రీను, పంగులూరి ఆదినారాయణ, జి.ఎలీషా, ఏడుకొండలు, తిమోతి, మరియు వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# కల్తీ మద్యం పాపం జగన్‌దే



సాలూరు, అక్టోబరు 23 కల్తీ మద్యం పాపం జగన్‌దేనని మంత్రి గుమ్మిడి సంధ్యారాణి అన్నారు. గురువారం సాలూరులో ఆమె విలేకరులతో మాట్లాడారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రం అంతటా కల్తీ మద్యం ఏరులై పారిందని, అది తాగి వేలాది మంది ప్రాణాలు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. 'జగన్ హయాంలో జేబ్రాండ్ పేరుతో కల్తీ మద్యం విచ్చలవిడిగా విక్రయించారు. ఆ మద్యం తాగి 30 వేల మంది ప్రాణాలు కోల్పోయారు. 30లక్షల మంది అనారోగ్యానికి గురయ్యారు. కల్తీ మద్యాన్ని అధిక ధరలకు విక్రయించి రూ.3,500 కోట్లు దోచుకున్నారు. కల్తీ మద్యం తయారీ, అమ్మకాలపై కూటమి ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతోంది. జగన్ హయాంలో మూడు లక్షలకుపైగా బెల్టుషాపుల ఉండగా అవన్నీ మూయించాం. బెల్టు షాపు నిర్వహిస్తే రూ.5 లక్షల జరిమానా విధిస్తున్నాం. మొలకల చెరువు మద్యం తయారీ ఘటనపై ఐదుగురు ఐపీఎస్ అధికారులతో కూడిన ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) ఏర్పాటు చేశాం. త్వరలోనే వాస్తవాలను ప్రజల ముందుంచుతాం. వైసీపీ నుంచి టీడీపీలోకి వచ్చిన నేతలపై ఆరోపణలు రావడంతోనే వారిని సస్పెండ్ చేశాం. ఇది మా ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనం. వైసీపీకి చెందిన ఎంపీ మిథున్‌రెడ్డి, చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి వంటి నాయకులపై కల్తీ మద్యం ఆరోపణలు ఉన్నా వారిని ఆ పార్టీ నుంచి సస్పెండ్ చేయలేదు. తాడేపల్లి ప్యాలెస్ పాత్ర అందుకే అనుమానాస్పదంగా ఉంది. కల్తీ మద్యం అరికట్టేందుకు ప్రభుత్వం ప్రత్యేక సురక్షా యాప్‌ను రూపొందించింది. విశాఖ, కాకినాడ, గుంటూరు, కర్నూలు, చిత్తూరులో నూతన మద్యం పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నాం. 13 రకాల ఈఎన్ఏ (ఎక్స్‌ట్రా న్యూట్రల్ ఆల్కాహాల్) పరీక్షల ద్వారా మద్యం నాణ్యతను కచ్చితంగా నిర్ధారిస్తున్నాం. బ్రాండెడ్ మద్యం అందుబాటులో ఉంచుతున్నాం. కల్తీ మద్యానికి రాష్ట్రంలో చోటులేదు.' అని మంతి పేర్కొన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగులకు ఊరట డీఏతోపాటు ఇతర ప్రయోజనాలపై దృష్టి




**జిల్లాలో 24వేల మందికి లబ్ధి**
**'ఆర్టీసీ'లో పదోన్నతులు**
**పోలీసు శాఖలో ఆర్జిత సెలవులు**
**సర్కార్ నిర్ణయంపై హర్షం**

టెక్కలి రూరల్, అక్టోబరు 23: రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న డీఏను సర్కార్ ప్రకటిస్తూ.. దీపావళి వేళ ఆయా కుటుంబాల్లో కాంతులు నింపింది. పోలీస్ శాఖ ఉద్యోగులకు ఆర్జిత సెలవులను నగదుగా మార్చుకునే అవకాశం కూడా కల్పించింది. ఆర్టీసీ ఉద్యోగులకు సైతం పదోన్నతులు కల్పించనున్నట్టు ప్రకటించింది. దీంతో ఉద్యోగుల్లో హర్షం వ్యక్తమవుతోంది. జిల్లాలో సుమారు 24వేల మంది ప్రభుత్వ ఉద్యోగులు ఉన్నారు. గత వైసీపీ ప్రభుత్వం రివర్స్ పీఆర్సీ ఇచ్చి ఉద్యోగులను మోసగించింది. కరువు భత్యం బకాయిలు ఉంచేసింది. పీఆర్సీ కమీషన్ వేయలేదు. ఉద్యోగుల సమస్యలను పట్టించుకోలేదు. సమస్యల పరిష్కరించాని కోరుతూ ఆందోళన చేసిన ఉద్యోగులపై కేసులు సైతం నమోదు చేసింది. కాగా.. ప్రస్తుతం రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేకపోయినా సీఎం చంద్రబాబునాయుడు ఉద్యోగుల సంక్షేమంపై దృష్టి సారించారు. ఇటీవల పంచాయతీల్లో జనాభాకు అనుగుణంగా గ్రేడ్‌లు ఏర్పాటు చేసి.. కార్యదర్శులకు పదోన్నతులు కల్పించేలా చర్యలు చేపట్టారు. గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేశారు. తాజాగా డీఏ ప్రకటించారు. గతేడాది జనవరి నుంచి చెల్లించాల్సిన 3.64 శాతం చొప్పున డీఏ బకాయిలను నాలుగు విడతల్లో ఉద్యోగులకు అందజేస్తామని స్పష్టం చేశారు. దీంతో నెలకు రూ.2వేల నుంచి గరిష్ఠంగా 6వేల వరకు ఆర్థిక ప్రయోజనం దక్కనుందని ఉద్యోగుల్లో ఆనందం వ్యక్తమవుతోంది. కాగా.. పీఆర్సీ ప్రకటన రాకపోవడంపై కొంతమంది ఉద్యోగుల్లో నిరాశ కనిపిస్తోంది. ఉద్యోగుల సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తామని ప్రభుత్వం చెబుతోంది.

ఉద్యోగ విరమణ వరకూ చైల్డ్‌కేర్ సెలవులు

సాధారణంగా మహిళా ఉద్యోగులకు సెలవులు కీలకం. కుటుంబాల్లో మహిళల ప్రసవం నుంచి పిల్లల వివాహాలు, వారి ప్రసవాలు, అనారోగ్య, అత్యవసర సమయాల్లో సెలవులు పెట్టాల్సిన అవసరం ఉంటుంది. అలా చైల్డ్‌కేర్ సెలవులు అనేవి ఉద్యోగి సర్వీసులో 18 ఏళ్లకే ముగిసేవి. మెడికల్ లీవు కానీ.. నష్ట సెలవులు కానీ పెట్టుకోవాల్సి వచ్చేది. కాగా చైల్డ్‌కేర్ సెలవులు పెట్టుకోవడానికి ఉద్యోగ విరమణ వరకూ రాష్ట్ర ప్రభుత్వం అనుమతించింది. దీంతో మహిళా ఉద్యోగులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

ఆర్టీసీ ఉద్యోగులకు ప్రయోజనం..

దశాబ్దాలుగా ఆర్టీసీ ఉద్యోగులు పదోన్నతుల కోసం ఎదురుచూస్తున్నారు. వైసీపీ సర్కారు ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసిందే తప్ప ఉద్యోగులకు ఒక్క ప్రయోజనం కల్పించలేకపోయింది. ప్రభుత్వ ఉద్యోగులని చెప్పి చాలా రకాల అలవెన్సులు నిలిపివేసింది. తాము అధికారంలోకి వస్తే ఆర్టీసీ ఉద్యోగులకు పదోన్నతులు కల్పిస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు. ఆ మేరకు ఆర్టీసీ ఉద్యోగులకు పదోన్నతులు కల్పించాలని నిర్ణయించారు. దీంతో చాలా మంది సీనియర్ ఉద్యోగులకు పదోన్నతులు కలగనున్నాయి. వారి కేడర్ మారి జీతం కూడా పెరుగుతుంది.

పోలీస్ శాఖకు మరింత ఉపశమనం

పోలీసుశాఖలో సెలవులు చాలా తక్కువ. అవి కూడా స్టేషన్ అధికారి అనుమతితోనే తీసుకోవాలి. వారాంతపు సెలవులు ప్రకటనలకే పరిమితమవుతున్నాయి. అయితే తమకు ఎర్న్, సరెండర్ లీవులు ఇవ్వాలని పోలీస్ శాఖ ఉద్యోగులు కోరుతూ వస్తున్నారు. దీనిపై కూటమి ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకుంది. నవంబరులో 50శాతం, జనవరిలో మిగిలిన 50శాతం సరెండర్ లీవుల చెల్లింపులు చేయనుంది. సరెండర్ లీవులను ఆర్జిత సెలవులుగా భావించి నగదు రూపంలో అందజేయనుండడంతో పోలీసులకు ప్రయోజనం దక్కనుంది.

ఆస్తి పన్ను మినహాయింపు..

ప్రభుత్వ ఉద్యోగుల సంఘం కార్యాలయాలకు సంబంధించి ఆస్తి పన్ను నుంచి మినహాయింపునిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీంతో జిల్లాలో ఎన్జీవో, రెవెన్యూ, విశ్రాంతి ఉద్యోగుల భవనాలకు సంబంధించి పన్ను చెల్లింపు విషయంలో ఉపశమనం కలుగనుంది.

కాస్త ఉపశమనం

గత ప్రభుత్వం రివర్స్ పీఆర్సీ వేయటం వల్ల పోరాటం చేయాల్సి వచ్చింది. ఉద్యోగులకు ఇప్పటివరకు నాలుగు విడతల కరువు భత్యం పెండింగ్ ఉంది. కూటమి ప్రభుత్వం ప్రకటించిన ఒక డీఏ వల్ల కాస్త ఉపశమనం లభించనుంది. ఇచ్చిన హామీ ప్రకారం ఐఆర్ ప్రకటించాలి.

– కిల్లారి నారాయణరావు, జిల్లా పీఆర్ ఉద్యోగ సంఘం అధ్యక్షుడు

పీఆర్సీ కమీషన్ వేయాలి

2023లో వేయాల్సిన పీఆర్సీ కమీషన్ ఇప్పటివరకు లేదు. దీనిపై దృష్టి సారించాలి. ఉద్యోగుల సమస్యలపై మరింత సానుకూలంగా స్పందించాలి.

# వేటకు వెళ్లి.. సరిహద్దు దాటి విదేశీ కోస్టుగార్డులకు చిక్కుతున్న మత్స్యకారులు



రణస్థలం, అక్టోబరు 23 మత్స్యకారులకు వలసబాట ఇబ్బందులు తప్పడం లేదు. ప్రభుత్వాలు మారుతున్నా, వారి కోసం కోట్లాది రూపాయలు ఖర్చుపెడుతున్నామని ప్రకటిస్తున్నా మత్స్యకారుల తలరాతలు మారడం లేదు. రణస్థలం మండలం దోనిపేట నుంచి ఇచ్ఛాపురం మండలం డొంకూరు వరకూ 193 కిలోమీటర్ల మేర తీరప్రాంతం విస్తరించి ఉంది. ఇచ్ఛాపురం, కవిటి, సోంపేట, మందస, వజ్రపుకొత్తూరు, సంతబొమ్మాళి, పోలాకి, గార, శ్రీకాకుళం రూరల్, ఎచ్చెర్ల, రణస్థలం మండలాల్లో 164 మత్స్యకార గ్రామాలున్నాయి. జిల్లాలో ఫిషింగ్ హార్బర్లు కానీ, జెట్టీలు కానీ అందుబాటులో లేకపోవడంతో మత్స్యకారులు సంప్రదాయ రీతిలో వేటకే పరిమితమయ్యారు. ఇప్పటికీ నాటు పడవలపై ప్రమాదకర స్థితిలో వేట సాగిస్తున్నారు. స్థానికంగా వేట గిట్టుబాటు గాక జిల్లా నుంచి వేలాది మంది మత్స్యకారులు చెన్నై, గుజరాత్, ముంబాయి, పారాదీప్ వంటి సుదూర ప్రాంతాలకు వలస వెళ్తున్నారు. జిల్లాలో 60 వేల మంది మత్స్యకారులు ఉండగా.. అందులో 32వేల మంది ఉపాధి కోసం వలస బాట పట్టారంటే ఎలాంటి దుస్థితి ఉందో అర్థం చేసుకోవచ్చు. వేటలో భాగంగా విదేశీ జలాల్లోకి ప్రవేశించి అక్కడి కోస్టుగార్డులకు చిక్కుతున్నారు. ఖైదీలుగా మారుతున్నారు. ఇటువంటి ఘటనలు ఎన్నో గతంలో జరిగాయి. ప్రమాదాల్లో మృత్యువాత పడిన వారు ఉన్నారు. అటువంటి విషాద సమయాల్లో బాధిత కుటుంబాలను పరామర్శిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు హామీలు గుప్పిస్తున్నారు. తరువాత వాటి గురించే మరిచిపోతున్నారు. మత్స్యకారులకు సాంత్వన కలిగే శాశ్వత ప్రాజెక్టులేవీ జిల్లాలో నిర్మాణం కావడం లేదు. ఇతర రాష్ట్రాలతో పోల్చుకుంటే మన రాష్ట్రంలో మాత్రం హార్బర్లు, జెట్టీల నిర్మాణం తక్కువే. చాలా రాష్ట్రాల్లో సగటున 30 కిలోమీటర్లకు ఒక జెట్టీని నిర్మించారు. కానీ ఇక్కడ మాత్రం మచ్చుకైనా కానరావడం లేదు. టీడీపీ హయాంలో భావనపాడులో హార్బర్ నిర్మాణానికి తలపెట్టగా దానిని మూలపేటకు మార్చారు. 2024 ఎన్నికలకు ముందు పనులు ప్రారంభించారు. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత శరవేగంగా పనులు సాగుతున్నాయి. ఇది పూర్తయితే మత్స్యకారులకు లబ్ధి కలుగనుంది. కంటితుడుపు చర్యలే

ప్రభుత్వ రాయితీలు, పథకాల విషయంలో మత్స్యకారులు కంటితుడుపు చర్యలకే పరిమితమవుతున్నారు. వేట నిషేధ సమయంలో అందించే 'మత్స్యకారుల సేవలో' పథకం కింద ఇప్పటికీ చాలామంది అర్హులకు లబ్ధి అందలేదు. వేటలో భాగంగా కంటి సంబంధిత వ్యాధులకు గురవుతున్న మత్స్యకారులకు పింఛన్లు అందిస్తామన్న ప్రభుత్వ హామీ బుట్టదాఖలైంది. సరిగ్గా వేట సాగక ఏటా వేలాది మంది మత్స్యకారులు కుటుంబాలను గ్రామాల్లో విడిచిపెట్టి సుదూర ప్రాంతాలకు వలసపోతున్నారు. స్థానికంగా ప్రత్యామ్నాయ ఉపాధి లేక కొంతమంది రహదారుల పక్కన కళ్లద్దాలు, బొమ్మలు విక్రయిస్తున్నారు. కనీసం మత్స్యకార గ్రామాల్లో ఉపాధి హామీ పనులు కూడా జరగని దుస్థితి. పక్క గ్రామాలు, మైదాన ప్రాంతాల్లోనైనా ఉపాధి పనులు కల్పించాలని మత్స్యకారులు ఎప్పటి నుంచో కోరుతున్నా ఫలితం లేదు. కూటమి ప్రభుత్వం స్పందించి స్థానికంగా ఉపాధి కల్పించేలా చర్యలు చేపట్టాలని మత్స్యకారులు కోరుతున్నారు.ప్రత్యేక దృష్టి.. మత్స్యకారుల సమస్యలపై ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి సారించింది. జెట్టీల నిర్మాణానికి సైతం సన్నాహాలు చేస్తోంది. వేట నిషేధ సమయంలో అర్హులందరికీ మత్స్యకార భరోసా అందించింది. అర్హులు సద్వినియోగం చేసుకోవాలి. కూటమి ప్రభుత్వం డీజిల్ రాయితీని సైతం ప్రకటించింది.

– సత్యంనారాయణ, మత్స్యశాఖ డీడీ, శ్రీకాకుళం వేటకు వెళ్తేనే పూట గడిచేది వేటకు వెళ్తేనే కుటుంబానికి పూట గడిచేది. తుఫాన్లు, వాతావరణం సరిగ్గా లేనప్పుడు రోజుల తరబడి ఇంటి వద్దే ఉండిపోతాం. కనీసం ఉపాధి హామీ పనులు ఉంటే కొంత ఇబ్బందులు తీరుతాయి. ప్రభుత్వానికి, అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా ఉపాధి పనులు పూర్తిస్థాయిలో కల్పించలేదు. – ఎం.సత్తిరాజు, మత్స్యకారుడు, కొవ్వాడఇబ్బందులు పడుతున్నాం స్థానికంగా వేట గిట్టుబాటు కాక చాలా ఇబ్బందులు పడుతున్నాం. తప్పనిసరైతే సుదూర ప్రాంతాలకు వలస వెళ్లాల్సి వస్తోంది. ఉన్న గ్రామాల్లో కుటుంబాలను విడిచిపెట్టి నానా అవస్థలు పడాల్సి వస్తోంది. ఇప్పటికైనా ప్రభుత్వం జిల్లాలో హార్బర్లు, జెట్టీల నిర్మాణం పూర్తిచేయాలి. – ఆకుల రాముడు, చిన్నకొవ్వాడ, మత్స్యకారుడు క్షేమంగా తీసుకువస్తాం : కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడుఉపాధి కోసం వలసబాట పట్టి.. బంగ్లాదేశ్‌లో చిక్కుకున్న విజయనగరం జిల్లాకు చెందిన మత్స్యకారులను క్షేమంగా తీసుకువచ్చేలా చర్యలు చేపడుతున్నామని కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఢిల్లీలో ఉన్న కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు.. ఈ ఘటనపై సమాచారం అందుకున్న వెంటనే బాధితులను స్వగ్రామాలకు తీసుకువచ్చే చర్యలను వేగవంతం చేశారు. బుధవారం రాత్రి ఈ సమస్యపై కేంద్ర విదేశాంగశాఖ మంత్రి జైశంకర్‌తో చర్చించి పరిస్థితిని వివరించారు. బంగ్లాదేశ్‌లో ఉన్న ఇండియా మిషన్, కోస్ట్‌గార్డ్‌లతో నిరంతరం ఇదే విషయమై సంప్రదింపులు చేస్తున్నట్లు వెల్లడించారు. మరోవైపు నిరంతరం అధికారులతో మాట్లాడి.. మత్స్యకారులను జాగ్రత్తగా రాష్ట్రానికి తీసుకువచ్చేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

Printed by katikala Vara Prasad. Published by katikala Vara Prasad. Owned by katikala Vara Prasad. Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006.published at D.no465 Le out no2 .Dodleru Road.Ysr Jagananna colony.Krosuru. Guntur AP. 522410. Editor. Katikala Vara Prasad.RNI APTEL/25/A2478. Ph:9849707349 . email:kvp6858@gmail.com.